సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
మంగళవారం 12 మే 2026

# ధ్వజ స్తంభ ఏర్పాటుకు... నిమ్మల శ్రీధర్ నిలువెత్తు సాయం.

కొలిమి చింతమాను వద్దగల సుబ్రమణ్య స్వామి గుడికి... సొంత ఖర్చులతో ధ్వజస్తంభం.

గుడి నిర్వాహకులకు రూ, 50 వేలు అందజేత.

గోరంట్ల మే 11 సీమ వార్త.





గోరంట్ల పట్టణంలోని కొలిమి చింతమాను వద్ద నిర్మాణ దశలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ధ్వజ స్తంభాన్ని విరాళంగా ఇవ్వడానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గోల్డ్ షాప్ యజమాని నిమ్మల శ్రీధర్ ముందుకొచ్చారు. ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు నిమ్మల శ్రీధర్ దాదాపు రూ,2.50 లక్షలకు పైగా విలువచేసే ద్విజ స్తంబాన్ని విరాళంగా ఇవ్వడానికి ముందుకు రావడం విశేషం. ఇందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల సూచన మేరకు సోమవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ నిర్మాణ పనుల ప్రారంభానికి రూ, 50 వేల నగదును నిమ్మల శ్రీధర్ అందజేశారు. ధ్వజస్తంభ పూర్తి నిర్మాణ ఖర్చులు భరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణస్వామి, టైలర్ కృష్ణ, సూర్యనారాయణ నాగభూషణప్ప నాగరాజు నాగప్ప తులసి చలపతి తదితరుల చేతికి నిమ్మల శ్రీధర్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుబ మహేంద్ర, సుభహన్, రోహిత్, గంగిరెడ్డి యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల్లో లోకేష్ అడుగు!

- అనంత,సత్యసాయి జిల్లాలలో లోకేష్ పర్యటన
- పార్టీ శ్రేణులతో చర్చలు,సమస్యల పరిష్కారానికి చర్యలు
- నేతలే కాదు..కార్యకర్తలతో కూడా సమీక్ష
- ముఖ్యమంత్రి పీఠం ఎక్కేందుకు మార్గం సుగమం
- రెండు జిల్లాలలో పార్టీ అంతర్గత విభేదాలు తగ్గించే యత్నం
- తిరుగుబాటు రాకుండా తొక్కిపెట్టే వ్యూహం



( అనంతపురం డెస్క్ - సీమవార్త ):

ఈనెల 14,15 తేదీలలో రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ఉమ్మడి అనంత జిల్లాలో పర్యటించనున్న సంగతి విదితమే.మొదటి రోజు సత్యసాయి జిల్లా, రెండవరోజు అనంతపురం జిల్లాల్లో ఆయన పార్టీ శ్రేణులతో సమీక్ష సమావేశాలు సమావేశాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా నేతల్లో ఉన్న పార్టీ అంతర్గత విభేదాలను దూరం చేసి అందరిలో ఐక్యత పెంచడం లక్ష్యంగా ఈ లోకేష్ యాత్ర జరుగుతున్నట్లు సమాచారం. " ఏ నిముషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు...విధి విధానమును తప్పించుటకై ఎవరు సాహసించెదరు" అని సినిమా కవి జూనియర్ సముద్రాల పేర్కొన్నట్లు రాజకీయాలలో ఏ క్షణంలో ఏమైనా జరగవచ్చు..అందుకే పైకి ఎంతగా నవ్వుతున్నా పదవిపోతుందనే దిగులు అనుక్షణం వారిని వేధిస్తూనే ఉంటుంది. ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో అదే జరుగుతోంది. అనేక కారణాలను దృష్టిలో ఉంచుకుని ఎలాగైనా ఈ పర్యాయం అధికారంలో ఉండగానే కుమారుడు లోకేష్ ను ముఖ్యమంత్రిని చేయాలని ముఖ్యమంత్రి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.శాసనసభల్లో కావాల్సినంత మెజార్టీ ఉన్నా సీనియర్లలో చాలామంది లోకేష్ నాయకత్వాన్ని బలపరిస్తారనే నమ్మకం లేదు. అదే సందర్భంలో యువతతో లోకేష్ మంత్రివర్గాన్ని నింపాలని, అదే సందర్భంలో లోకేష్ ఆదేశాలను గౌరవించే సభ్యులు ఉండాలనే ఆలోచన గత అనుభవాల దృష్ట్యా బాబులో కనిపిస్తుంది.తన రాజకీయ చతురతలో భాగంగా ఈ ఎన్నికలకి ముందే ప్రజలకు, పార్టీ శ్రేణులకు లోకేష్ ను పరిచయం చేస్తూ యువ గళం పేరుతో ఆయనను జనంలోకి పంపాడు.లోకేష్ అధికారంలోకి రాకముందే రెడ్ బుక్ పేరుతో ప్రజల్లో నానా అలజడి సృష్టించారు.అధికారం చేతికి వచ్చాక ప్రతిపక్ష వైకాపా నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదుచేయించి ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం లేకుండా నోరుమూయించారు. అయినా కొందరి ధైర్యంగా ప్రభుత్వ విధానాలను విమర్శించడం ఆగలేదు. ఇదిలా ఉండగా ప్రభుత్వం ఏర్పాటుచేసి రెండేళ్లు పూర్తికావస్తుండగా రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా అంతర్గత విభేదాలు తలెత్తాయి. - మిగతా3లో

# ఫెర్రర్ ఘాట్‌లో పరిటాల శ్రీరామ్..!!

- ....ఫెర్రర్ ఘాట్ ను సందర్శించనున్న మంత్రి నారా లోకేష్
- బత్తలపల్లిలో ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల శ్రీరామ్
- ఆర్కే ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశ ఏర్పాట్లు పరిశీలన
- ధర్మవరం పార్టీ కార్యాలయంలో నేతలతో సమావేశం





# రాయలసీమ నేటి నుండి..."రాయల్" సీమ.



- చంద్రబాబు విజన్ తో రాయలసీమ యువతకు బంగారు భవిష్యత్తు
- తిరుపతి జిల్లా వేదికగా కొలువుదీరనున్న రాయల్ ఎన్ ఫీల్డ్ కంపెనీ.
- రూ.2,200కోట్ల పెట్టుబడితో ఏపీలోకి అడుగుపెట్టనున్న ఎన్ ఫీల్డ్ కంపెనీ
- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

# మొక్కలు నాటుదాం... ఆక్సిజన్‌ను పెంచుదాం..!!

....పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిద్దాం.

...ఎమ్మెల్యే పల్లె సింధూర,కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి మే11 (సీమవార్త బ్యూరో) :-





పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్ లు పేర్కొన్నారు. సోమవారం గణేష్ కూడలిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కలెక్టర్ శ్యాంప్రసాద్ లు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం హరితాంధ్ర లక్ష్యంతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని, మొక్కలను నాటడమే కాకుండా వాటిని పెంచి సంరక్షించడం కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు.అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారులు ,మున్సిపల్ ,రెవిన్యూ అధికారులు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త
తెలుగు దినపత్రిక

# వేల సంవత్సరాల అసమానతలు

- రూపుమాపిన సామాజిక ఉద్యమ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- బీసీ వి న్యాయవాది హైకోర్టు శివరామకృష్ణ.

మడకశిర మే 11 సీమ వార్త కర్ణాటక రాష్ట్రం

తుమకూరు జిల్లా పావగడ తాలూకా పెల్లిజీవి గ్రామంలో అంబేద్కర్ జయంతి పండుగ కార్యక్రమాన్ని మహిళలు జ్యోతులు మోస్తూ అంగరంగ వైభవంగా నారాయణ అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగినది. పెల్లి జీవి గ్రామస్తులు ఆహ్వాన మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది హైకోర్టు ,బహుజన చైతన్య వేదిక శివరామకృష్ణ మాట్లాడుతూ వేల సంవత్సరాల నుంచి వివక్షత ఎదుర్కొన్న దళిత జాతిని అనేక అసమానతలు నుండి కాపాడి ,బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటాలు ఉద్యమాలు ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసి బహుజన లను చైతన్యవంతులు చేసి రాజ్యాంగం అనే చట్టం ద్వారా అనేక హక్కుల అవకాశాలు కల్పించి, సమాన హక్కులు సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పులు సాధించి విద్యా ఉద్యోగ రంగాలలో బహుజనుల అభివృద్ధికై పాటుపడి పారిశ్రామిక రాజకీయ రంగాలలో ముందడుగు వేస్తేనే దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుందని



అదేవిధంగా మహనీయుడు డాక్టర్ బావ అంబేద్కర్ విద్య ద్వారానే విశ్వమేధావి అయినాడు కావున ప్రతి ఒక్కరూ వారి పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ఆలోచించాలని అంబేద్కర్ జయంతి పండుగ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నారాయణ రామాంజనేయులు పెల్లి జీవి గ్రామస్తులకు శివరామకృష్ణ ధన్యవాదాలు తెలియజేసినాడు ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు రుద్దం బాబు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్, గౌరవ సలహాదారుడు డివిఎంసి మెంబర్ బిసిగానపల్లి రామాంజినప్ప, రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్, గౌరవ సభ్యులు చల్లపల్లి తిప్పన్న, మునిమడుగు మూర్తి ,హర, గౌరాస్పల్లి సురేష్ నరేష్ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



# అంగవైకల్యాన్ని జయించి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన విద్యార్థులు

- ఏపీ సమగ్ర శిక్ష అమరావతి ఆధ్వర్యంలో అరుదైన ఘనత
- పసల ప్రసాద్‌కు కలెక్టర్ అభినందనలు

పుట్టపర్తి మే11 (సీమవార్త బ్యూరో) :-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీ సమగ్ర శిక్ష అమరావతి ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వెంచర్ స్పోర్ట్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది జోన్ల నుండి మొత్తం 919 మంది అంగవైకల్యంతో కూడిన విద్యార్థులను ఎంపిక చేశారు. వీరిలో 70 మందిని తుది ఎంపిక చేయగా, అందులో 25 మంది విద్యార్థులను ప్రత్యేక శిక్షణ కోసం ఎంపిక చేసి మౌంట్ ఎవరెస్ట్ అధిరోహణకు పంపించారు.ఈ బృందం ఏప్రిల్ 15న యాత్రను ప్రారంభించి, ఏప్రిల్ 25న ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సుమారు 5364 మీటర్ల ఎత్తు వరకు చేరుకొని దేశభక్తిని చాటారు. అనంతరం ఏప్రిల్ 30న సురక్షితంగా తిరిగి వచ్చారు. శారీరక లోపాలను, అంగవైకల్యాన్ని అధిగమించి ఈ అరుదైన ఘనత సాధించిన విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, ఎస్పీడీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. ఇదే సందర్భంలో శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలానికి చెందిన విద్యార్థి పసల ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శాలువా కప్పి అభినందించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కడపల శంకర్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్పీ పుల్లన్న, సమగ్ర శిక్ష అభియాన్ ఐఆర్పీలు మురళి, మల్లికార్జున, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వర్కింగ్ రాష్ట్ర సెక్రటరి గా గుండా శ్రీ కాంత్.



పెనుకొండ మే 11 సీమవార్త.

వాసవి సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా గుండా శ్రీకాంత్ ను నియమించినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు. సోమవారం రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య,శబరి వరప్రసాద్ చేతుల మీదుగా కర్నూలులో నియామక పత్రం అందుకున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి నేను చేపట్టే కార్యక్రమాలకు మీ సంపూర్ణ సహకారాలు ఉండాలని కోరారు. అలాగే ఆర్యవైశ్య జాతి, సామాజిక, ఆర్థిక, రాజకీయ వైభవం పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. నన్ను ఈ పదవికి ఎంపిక చేసినందుకు రాష్ట్ర ఆర్యవైశ్యులు తరపున నా యొక్క కృతజ్ఞతలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యులు బుక్కాల్ సూర్యనారాయణ, కొప్పు చందన్ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## 20 న కెమిస్టులు మరియు డ్రగ్గిస్టుల దేశవ్యాప్త బంద్

- తహసిల్దార్ కు వినతి

**అమరాపురం మే 11 సీమవార్త:** అఖిలభారత మరియు ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పదేశాల మేరకు ఈనెల 20వ తేదీ అన్ని మెడికల్ షాపులు దేశవ్యాప్తంగా బంద్ చేయాలని నిర్ణయించడంతో సత్యసాయి జిల్లా మెడికల్ షాప్ అసోసియేషన్ ఈసీ మెంబర్ ఏకాంతరాజు, అమరాపురం మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ హనుమంతరాయప్ప మరియు అసోసియేషన్ సభ్యులు కలిసి అమరాపురం తహసిల్దార్ లక్ష్మీనరసింహం కు, మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో వినతిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కెమిస్టులు మరియు డ్రగ్గిస్టులు అసోసియేషన్ ప్రకటించిన ఆదేశాల మేరకు మండల మెడికల్ స్టోర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 13న కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని ప్రతి మెడికల్ షాపు వద్ద బంద్ పోస్టర్ ను ప్రదర్శించవలెను. ఈనెల 15వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి ఒక్క కెమిస్టు బ్లాక్ రిబ్బన్ ధరించి నిరసన తెలుపవలెను. ఈ ఫార్మసీ ని నిలిపివేయాల్సిందిగా మీ మీ జిల్లాలలోని పార్లమెంట్ సభ్యుల ద్వారా హెల్త్ మినిస్టర్ కి లెటర్స్ ఇప్పించవలెను. 19 వ తేది అర్ధరాత్రి నుండి 20వ తేది అర్ధరాత్రి వరకు సంపూర్ణ బంద్ ను నిర్వహించవలెను. అదేవిధంగా జిల్లాలలోని కలెక్టర్లకి, మీ మీ ప్రాంతాలలో జాయింట్ కలెక్టర్లకు ఆర్డీవోలకు స్థానిక తహసీల్దార్లకు బంద్ నోటీసు ఇవ్వవలసిందిగా తెలిపినట్లు వారు తెలిపారు. జిల్లాలలో ఉన్న ఎడిసి, లేదా డ్రగ్ ఇన్స్పెక్టర్లకు మరియు సూపరిండెంట్ ఆఫ్ పోలీసులకు కానీ డిప్యూటీ



సూపరిండెంట్ ఆఫ్ పోలీసుల గార్లకు బంద్ నోటీసులు ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. ఈనెల 13వ తేది లోపల ఇచ్చి ప్రెస్ కాన్ఫరెన్సులు నిర్వహించవలెనని రాష్ట్ర అధ్యక్షులు వెంకటరత్నం ప్రధాన కార్యదర్శి కరుణ కుమార్ గుప్తా ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. నెల 20 తేదీన 9 గంటల నుండి ఒంటిగంట వరకు ర్యాలీలు నిర్వహించవలెనని వారు పేర్కొన్నట్లు ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఫార్మా న్యూటికల్ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేస్తున్న కీలక సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు వినతులు అందజేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేనందుకు దేశవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చినట్లు వారు పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఔషధ సరఫరా వ్యవస్థ దెబ్బతింటున్నట్లు వారి పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ చేపట్టే బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుండె గౌడ్, అజయ్, రవిచంద్ర, వీరేష్, హరి, అమర్, భాస్కర్, మంజునాథ్, సురేష్, హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సహాయకులకు ఉద్యోగం నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.

మడకశిర మే 11 సీమ వార్త



మడకశిర అంగన్వాడి ప్రాజెక్టులో ఆరు మంది కి అదేవిధంగా గుడిబండ మండలం అంగన్వాడి ప్రాజెక్టులో వలస గ్రామానికి ఒకరు.మొత్తం ఏడు మంది అంగన్వాడి సహాయకులకు ఉద్యోగ నియామక పత్రాలను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సోమవారం అందజేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడి సహాయకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో చిన్న పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించి జాగ్రత్తగా చూసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్లు లీలావతి, సన్నమ్మ, మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, జడ్పిటిసి ఉమేష్, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, దాసిరెడ్డి, కన్వీనర్లు ఈరన్న, తిప్పే స్వామి, భరత్, మంజునాథ్, మీసేవ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సంస్థలో డ్రైవర్లకు ఉద్యోగ అవకాశాలు.

ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ.

ధర్మవరం మే 11 సీమ వార్త ;



ధర్మవరం ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు ఉద్యోగ నియామక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధర్మవరం డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లగా డైలీ వేజెస్ ప్రాతిపదికన పనిచేయుటకు హెవీ లైసెన్స్ కలిగి ఉండి అనుభవం కలిగిన డ్రైవర్లు (చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి వాహనం నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను.) కావలెను అని తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో డిపో మేనేజర్ కార్యాలయమును సంప్రదించవలెను అని తెలిపారు. పరిమిత ఖాళీలు మాత్రమే ఉన్నందున ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు.

ధర్మవరం మే 11 సీమ వార్త:



ధర్మవరం పట్టణంలోని కేశవ నగర్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని గురుస్వామి విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం తిక్కలూరు నారాయణ వారిచే తాంత్రిక పద్ధతిలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చివరి రోజు బుధవారం హోమాలు కళాశాభిషేకం, అన్న ప్రసాద వితరణతో పాటు వడిపూజ అయ్యప్ప రథోత్సవం, ఉయ్యాల ఉత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజున పట్టణ ప్రజలతోపాటు అయ్యప్ప స్వామి భక్తబృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు ఉద్యాన పంటల పై తగిన జాగ్రత్తలను పాటించాలి: ఉద్యాన అధికారి అమరేశ్వరి

ధర్మవరం రూరల్ మే 11 సీమవార్త :



రైతులు ఉద్యాన పంటలను రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని ఉద్యాన అధికారి అమరేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎల్నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాలలో తాము సూచించిన ప్రకారం పంటలు వేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నేలలో తేమను నిల్వ ఉంచడానికి చెట్ల చుట్టూ ఎండిన ఆకులు ,వరిగడ్డి ,కొబ్బరి చెక్కలు, లేదా ప్లాస్టిక్ మల్చింగ్ వంటి వాటితో నేలకు కప్పడం వల్ల తేమ నిల్వ ఉంటుందని తెలిపారు. వంట పూర్తి అయిన తోటలలో ప్రూవింగ్ చేయడం ద్వారా నీటి వినియోగం తగ్గుతుందన్నారు. డ్రిప్పు ద్వారా ఉదయము లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే నీరు పెట్టాలి అని తెలిపారు. అధిక రసాయన ఎరువులు వాడడం పూర్తిగా తగ్గించాలని, పశువుల ఎరువు వాడకం వల్ల నేలలో నీరు నిల్వ ఉండే సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఫారం పాండ్లు, వర్కోలేషన్ గుంతలు నిర్మించుకోవాలని, పూత కాయ ఏర్పడే దశలలో చెట్లకు తప్పనిసరిగా నీరు అందించాలని తెలిపారు. యూరియా మూడు గ్రాములు మల్టీకే ఐదు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం వలన మొక్కలలో పెట్ట పరిస్థితులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. కావున రైతులు పై విషయాలను గమనించి సరైన పద్ధతులతో పంటలను వేసుకోవాలని తెలిపారు.

## సంత రోజున మజ్జిగ పంపిణీ

- వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గడ్డం కుళ్లాయప్ప



**ధర్మవరం రూరల్ మే 11 సీమవార్త :** పట్టణంలో ప్రతి సోమవారం సంత జరుగుతుంది. ఈ క్రమంలో ఎండ వేడిమి తట్టుకోలేక గ్రామీణ పట్టణ ప్రాంతాల నుంచి కాయగూరలు ఇతర సరుకులు కొనడానికి వందల సంఖ్యలో మార్కెట్కు వస్తూ ఉంటారు. ఈ సందర్భంగా వారికి ఎండ నుండి ఉపశమనం పొందడానికి వైఎస్సార్సీపీ గడ్డం కుల్లాయప్ప ఆధ్వర్యంలో 80 లీటర్ల మజ్జిగను 2500 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు తనకు తోచిన సేవా కార్యక్రమాన్ని నిర్వహించుట నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ మజ్జిగ పంపిణీ పట్ల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బెస్త వెంకటరమణ, బెస్త ఆదినారాయణ, బసవరాజు, బెస్త శివ, అంకే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్

టి సుండుపల్లె మే 11సీమ వార్త



మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి స్కానింగ్‌కు రిఫర్ చేశారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన 35 మంది గర్భిణీలకు మడితాడు గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి, సుబ్బరాజా భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రూబీన, వీరనారాయణ, పార్వతమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి పర్యటన జయప్రదం చేయండి.

– వైయస్సార్సీపి పార్టీ నాయకులు

ధర్మవరం రూరల్ మే 11 సీమవార్త :



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి మంగళవారం అనంతపురం జిల్లా పామిడికి రారున్నారని ధర్మవరం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు బెంగళూరులోహెలికాప్టర్ ద్వారా బయలుదేరుతారని, ఉదయం 11 గంటల 10 నిమిషాలకు పామిడిలో హెలికాప్టర్ ద్వారా దిగడం జరుగుతుందన్నారు. 11 గంటల 35 నిమిషాలకు పామిడి చేరుకుంటారన్నారు. తదుపరి ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుని వివాహానికి హాజరవుతారని, అవకాశం ఉంటే నాయకులతో సమావేశం ఉంటుందని తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 10 నిమిషాలకు పామిడి నుండి బెంగళూరుకు టేక్ ఆఫ్ అవుతారని తెలిపారు.

## జనగణన సర్వేను పరిశీలించిన: తహసిల్దార్ కే.మనోజ్ కుమార్ రెడ్డి,

నల్లమాడ:మే11(సీమవార్త):



స్థానిక మండల పరిధిలోని రెడ్డిపల్లి,వంకరకుంట గ్రామాలల్లో జరుగుతున్న సెన్సెస్ ఇండ్ల జనగణన సర్వేను సోమవారం సెన్సెస్ చార్జ్ ఆఫీసర్,తహసీల్దార్ కే.మనోజ్ కుమార్ రెడ్డి కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లును ఆయన ఆరా తీశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, జనగణన ప్రక్రియను పక్కాగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఇండ్ల జనగణన సెన్సెస్ సర్వే చేసే విధానంపై ఎన్యుమరేటర్లకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.దీంతో ప్రజలందరూ సెన్సెస్ జనగణన కు ఫీల్డ్ లెవెల్ ల్లో సర్వే చేసే ఏన్యుమరేటర్లు కు సహకరించాలని తహసిల్దార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు భారతి, సంజీవులు,జగన్మోహన్ రెడ్డి, మహమ్మద్ బేగ్,ప్రియాంక, హేమావతి,సాదిక్, సెన్సెస్ టెక్నికల్ అసిస్టెంట్ కరీముల్లా, సిబ్బంది లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

## జి జి హట్టి అంగనవాడి సహాయకులు ఇంద్రజకు నియామక పత్రం అందజేత





మడకశిర మే 11 సీమ వార్త

నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండలం జి.జి.హట్టి అంగన్‌వాడీ సహాయకులుగా ఎంపికైన ఇంద్రజ కి శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అంగనవాడి సహాయకులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. దానిలోనే భాగంగానే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియోజకవర్గ పరిధిలోని రోళ్ళ మండలం జి జి హట్టి సహాయకులుగా ఎంపికైన ఇంద్రజకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్లు లీలావతి, సనమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, కన్వీనర్ ఈరన్న, క్లస్టర్ కన్వీనర్ కొత్తపాలెం మంజునాథ్, క్లస్టర్ ఇంచార్జ్ భరత్, యూనిట్ ఇంచార్జ్ మీసేవ వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి.



ధర్మవరం మే 11 సీమ వార్త;

ధర్మవరం పట్టణములోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల కోటా మున్సిపల్ హైస్కూల్ వద్దగల తోపుడు బండిపై 40 సంవత్సరాలు వయసు గల గుర్తుతెలియని మగ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించగా, పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన మేరకు కూలి పని చేసుకుని ఇక్కడే ఉండే వాళ్ళని చెబుతున్నారు. మొత్తం మీద ఈ వ్యక్తి వివరాలు తెలిసినవారు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి మహిళకు గాయాలు

లేపాక్షి సీమ వార్త మే 11 :



లేపాక్షి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని సోమవా రం బ్యాంకు వద్ద ద్విచక్ర వాహనంతో రత్నమ్మ అనే మహిళా గాయపడింది. కర్ణాటక గుండ్ల కొత్తూరు కు చెందిన రత్నమ్మ వస్తుండగా ద్విచక్ర వాహనానికి కుక్క ఆకస్మాత్తుగా ఆటు రావడంతో దానిని తప్పించబోయే ప్రయత్నంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడింది. సంఘటనలో గాయపడిన రత్నమ్మను 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# లేపాక్షిలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో మరో వసతి గృహం ఏర్పాటు చేయండి

– రాష్ట్ర టూరిజం శాఖ సమావేశంలో డైరెక్టర్ జయప్ప

లేపాక్షి సీమా వార్త మే 11 :




ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దేవాలయంలో శిల్పకళా నైపుణ్యం అద్భుతం ఆచా ర్యులకు నిలయమైన లేపాక్షిలో ప్రస్తుతం రాష్ట్ర టూరిజం లో ఉన్న రూమ్స్ సరిపో వని వెంటనే మరో 10 గదులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప కోరారు. సోమవారం విజయవాడ టూరిజం కార్యాల యంలో చైర్మన్ డైరెక్టర్లు ఉన్నతాధి కారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికా రులతో జయప్ప మాట్లాడుతూ లేపాక్షి ప్రస్తుతం పర్యా టకులతో సందడిగా మారిందని వసతి గదులు తక్కువ ఉండడంతో వచ్చిన పర్యాటకులు హిందూపురం లేదా బాగేపల్లి ప్రాంతాలలో రాత్రి బస్సుచేసి లేపాక్షి కి రావడం జరుగుతుందన్నారు. కాబట్టి టూరిజం శాఖ నుండి వసతి ఏర్పాటు చేయాలని ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఉన్న టూరి జంపై మరో ఎనిమిది గదుల నిర్మాణానికి నిధులు విడుదలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలియజేయడంతో స్పందించిన జయప్ప ప్రస్తుతం ఉన్న టూరిజం పై గదులు నిర్వహించడానికి పురావస్తు శాఖ అధికారులు అనుమతులు ఇవ్వలేదని వసతి గృహానికి పక్కనే నంది విగ్రహం ఉండడంతో కట్టడాలు నిర్మించడం నిషేధమని అధికా రులు తెలిపినట్లు ఆయన టూరిజం అధికారులకు సూచించారు. అయితే టూరిజం వెనుక భాగంలో వసతిగృహానికి అనువైన స్థలం ఉందని వెంటనే అక్కడ నిర్మాణానికి రుణాలకు సిద్ధం చేయాలని జయప్ప కోరారు. దానిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఉన్నతాధికారులు త్వరలోనే స్థలాన్ని పరిశీలించి పర్యాట కులకు అనుకూలంగా మంచి వసతి గదులు నిర్మాణానికి విధులు మంజూరు చేస్తామని తెలిపారు. దీనిపై రాష్ట్ర అధికారులు చైర్మన్ డైరెక్టర్లకు జయప్ప కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలో రైతు పంట రుణాలను మాఫీ చేయాలి.

:-డా. పోతుల నాగరాజు డిమాండ్.

అనంతపురం మే11సీమవార్త.



దేశానికి ఆహార ధాన్యాలు,పండ్లు, కాయగూరలు, పండించే రైతు పరిస్థితి చాలా దయనీయంగా తయారైందని అందువల్ల రైతుల రుణాలు మాఫీ చేయాలని ఆర్పీఎస్ వ్యవస్థాపకులు పోతుల నాగరాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డీమాండు చేశారు.
రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే, ఎందుకు అంటే ఒక వైపు కార్పొరేట్ కంపెనీలకు పెద్ద ఎత్తున వసతులు కల్పించి, వారికి విలువైన భూములు, నీరు, కరెంట్, బ్యాంక్ ఋణం ఇప్పించడం, టాక్స్ రద్దు చేయడం, చివరికి వారు బ్యాంక్ ల నుంచి తీసుకోన్న రుణాలు కూడా మాఫీ చేయడం మన ప్రజా ప్రభుత్వాలు చేస్తున్న పని అన్నారు.2014 నుంచి ఇప్పటి వరకు లక్షల ఎకరాల భూములను తక్కువ ధర కు, లేదా 33 సంవత్సరాల లీజు లకు ఇవ్వడం జరిగింది, వారు ఇచ్చే హామీ ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశం లో నిరుద్యోగ నిర్ములన, పారిశ్రామిక ప్రగతి జరుగుతుంది అని చెప్పడం, మరి ఎక్కడ జరిగింది పాలకులు సమాధానం చెప్పాలన్నారు.మరొక వైపు ప్రగతి ప్రజల కు జరిగిందో లేదో కానీ పార్టీ లకు, కార్పొరేట్ కంపెనీ యాజమాన్యం కు జరిగింది. ఎలా అంటే తక్కువ ధర లకు భూములు ఇతర వసతులు పొందారు, లక్షల కోట్ల రూపాయలు ఋణం తీసుకొని బ్యాంక్ లకు ఎగవేశారు. వాటిని తిరిగి ప్రభుత్వం రద్దు చేశారు ఇలా 2014 నుంచి ఇప్పటి వరకు 23 లక్షల కోట్ల రూపాయలు రద్దు చేశారు. కార్పొరేట్ కంపెనీ యాజమాన్యాలకు ప్రయోజనం చేకూరే విదంగా కేంద్ర ప్రభుత్వం పని చేయడం జరిగిందన్నారు.రైతులు ఏం పాపం చేసాలని ఈ దేశంలో నిరంతరం కష్టపడి పంట పండిస్తే పండించిన పంట లకు గిట్టుబాటు ధర రాదు, మార్కెట్ లో దళారీ ముఖ్య పాత్ర పోసిస్తూ రైతు శ్రమ ను దోచుకొని లాభ పడుతుంటే ఈ ప్రభుత్వాలు ఈ మోసం ను కట్టడి చేయడం లో విఫలం అయ్యింది. పంట పెట్టి నష్ట పోయిన రైతు కు ప్రభుత్వం ఏవిధంగా సహాయం చేయడం లేదు. చేసిన అప్పు ఎక్కువ అయ్యి ఏం చేయాలో దిక్కు తెలియక ఆత్మ హత్యల వైపు రైతు వెళుతున్నా పాలకులకు దయ లేదు? రైతు తన శ్రమ తో మంచి ఆహారం తో పాటు పర్యావరణ పరిరక్షణ కు పాటుపడుతూ, మంచి ఆక్సిజన్ ఉత్పత్తి చేసే యజమాని గా ఉంటే అలాంటి రైతు కు ఈ దేశంలో ఆదరణ లేదు,
పర్యావరణమును విధ్వంసం చేస్తున్న కార్పొరేట్ లకు రాయితీలు, వసతులు, మాఫీ లు మరి పర్యావరమును కాపాడే రైతు కు మాత్రం సంకెళ్లు, ఆత్మహత్యలేనా ఈ దేశం లో అని పోతుల నాగరాజు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ను ప్రశ్నిస్తూ, దేశ వ్యాప్తంగా బ్యాంక్ లలో ఉన్న రైతు పంట ఋణం మాఫీ చేయాలని, పండ్ల తోట లను సాగు చేస్తున్న రైతు లకు ఎకరాకు లక్ష రూపాయలు సహాయం ప్రతి సంవత్సరం అందించి దేశంలోని రైతు లను అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## 5 నెలలుగా జీతాలుల్లేవు. ..సత్యసాయి కార్మికులు ఆక్రందన



నల్లమాడ:మే11 (సీమవార్త):

మండల కేంద్రమైన నల్లమాడలోని సత్యసాయి తాగునీటి పంపు హౌస్ వద్ద తాగునీటి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 7వ రోజుకు చేరింది. ముందుగా కార్మికులు పంపు హౌస్ ఎదుట మోకాళ్లపై నిలుచుకొని వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ..సత్యసాయి తాగునీటి పథకంలో 30 సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా దాదాపు 20 గ్రామాల ప్రజలకు తాగునీరు అందిస్తున్న మాకు గత ఐదు నెలల నుండి రావలసిన బకాయిపడ్డ వేతనాలు వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే ఉద్యోగ భద్రత,సరైన జీతాలు లేవని కార్మికులు ఆరోపించారు.అయితే పథకం బోర్డు ఆధీనంలోనే కొనసాగాలని,1997 నుండి కేటాయించినట్లు రాష్ట్ర బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.దీంతో ప్రజల దాహార్తిని తీర్చే పథకంపై నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని కార్మికులు పేర్కొన్నారు.కావున తక్షణమే జీతాలు పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు వేడుకుంటున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులు నేసే వెంకటేష్,కే.సుధాకర్,బి.చెన్నకేశవులు, బి.శ్రీనివాసులు ,కే.శంకర్, యన్. రామాంజనేయులు, టి. సాయినాథ్, పి.రాజశేఖర్ రెడ్డి, సి.రామచంద్రారెడ్డి, ఆర్. మురళీమోహన్, టి.కేశవ,బి. నరేష్, బి.భాస్కర్,జి. రామ్మోహన్,ఎస్ఎం.భాష, తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి RTC బస్టాండ్‌లో పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభం

ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యం : ౘూౘా రోహిత్ కుమార్ చౌదరి



తాడిపత్రి మే 11 సీమ వార్త: తాడిపత్రి RTC బస్టాండ్ ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్‌ను సోమవారం ౘూౘా రోహిత్ కుమార్ చౌదరి IPS ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాడిపత్రి టౌన్ CI ఆరోహన రావు ఆర్టీసీ డిపో మేనేజర్ బి. మురళిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ASP మాట్లాడుతూ బస్టాండ్ పరిసరాల్లో దొంగతనాలు, ఈవ్ టీజింగ్, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రయాణికులు తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని, ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఇజ బస్టాండ్ ప్రాంతంలో ప్రజలకు మరింత భద్రత కల్పించేందుకు ఈ అవుట్ పోస్ట్ ఉపయోగపడుతుందని పోలీస్ అధికారులు తెలిపారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 50 శాతం పైగా రిజర్వేషన్లు కల్పించాలి : బీసీ నేతలు





మడకశిర మే 11 సీమ వార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు పెంచి, కనీసం 50 శాతం పైగా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో గౌరవ ముఖ్యమంత్రి కి మరియు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్) గారికి బీసీ నేతలు సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కెంచ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు జనాభాలో దాదాపు 60 శాతం ఉన్నప్పటికీ, స్థానిక సంస్థల్లో తగిన రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. గతంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం వరకు రిజర్వేషన్లు అమలులో ఉండేవని, అనంతరం గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వాటిని 24 శాతానికి తగ్గించడం వల్ల గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్లలో బీసీల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు గతంలో ఉన్న రిజర్వేషన్లు పునరుద్ధరించడంతో పాటు, జనాభా నిష్పత్తిని పరిగణనలోకి తీసుకొ

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసి వృత్తి నైపుణ్యాలలో శిక్షణనివ్వండి.

- 28 ఏళ్లుగా సాయికళ-మాళప్ప దంపతులు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం.

-- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య- బాలాజీ.

హిందూపురం మే11 సీమవార్త.







వేసవి సెలవులలో కాలం వృధా చేయకుండా వ్యసనాలకు బానిసలు కాకుండా పేద విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి వారికి వివిధ రకాలైన శిక్షణలు ఇచ్చి వారిని ప్రయోజకులుగా చేయడానికి పాటుపడుతున్న మార్గదర్శి విద్యానికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కె. సాయికళ,కార్యదర్శి కే. మాళప్ప అభినందనీయులని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం 28 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తూ కరాటే, కంప్యూటర్, యోగ, డ్రాయింగ్, డాన్స్,చక్కని దస్తూరి,క్రమశిక్షణ విద్యనందిస్తున్న మార్గదర్శి విద్యనికేతన్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు అన్నారు.హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న 28 వ సం. ఉచిత వేసవిబడి విద్యార్థుల సమక్షంలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే పిఎ లు హాజరై ప్రసంగించారు.రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవిబడి విద్యార్థులకు హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో దాతలు పార్లమెంట్ సెక్రటరీ వి.రుబీనా బేగం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ విద్యార్థులకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కె.మాళప్ప,రుబీనా బేగం, అబూబకర్, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్, ,ఉపాధ్యాయులు కే.సాయికళ, మమత, సిరి, సాయి, సమీరా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాటి మనిషికి అండగా నిలవడంలోనే నిజమైన మానవత్వం- ప్రేమతత్వం

- నిరుపేద మహిళలకు వస్త్రదానం

- వికలాంగ కుటుంబానికి ఆర్థిక చేయూత

కళ్యాణదుర్గం, మే 11, సీమవార్త





సాటి మనిషి కష్టంలో తోడుగా నిలబడటం కంటే గొప్ప ధర్మం లేదని, సహాయం చేసే చేతులలోనే దైవత్వం, ప్రేమతత్వం, మానవత్వం సజీవంగా ఉంటాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. మానవసేవే మాధవసేవ అన్న భావనతో విశ్రాంత ఉపాధ్యాయు డు నరసింహులు సోమవారం కళ్యాణదుర్గంలోని పెన్షన్ భవన్‌లో నిరుపేద మహిళలకు వస్త్రదానం, వికలాంగుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మల్లికార్జున అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథు లుగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్, ఉపాధ్యక్షులు సురేష్, వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్ తదితరులు హాజరయ్యారు.సభలో వక్తలు మాట్లాడుతూ, సమాజంలో ఎన్నో నిరుపేద కుటుంబాలు జీవన పోరాటంలో సహాయం కోసం ఎదురు చూస్తున్నాయని, అలాంటి వారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. సంపద ఉన్నవారు కొంతమేర సేవాభావంతో ముందుకు వస్తే ఎంతోమంది పేదలకు ఉపశమనం కలుగుతుందని అన్నారు. విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాల్సిన సమయంలోనూ నరసింహులు సేవా కార్యక్రమాలకు అంకితమవడం ఆదర్శనీయమని కొనియాడారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ మాట్లాడుతూ, పేదరికంలో పుట్టి కష్టాల్ని ఎదుర్కొంటూ జీవితంలో ఎదిగామని, అదే అనుభవం తమను సేవా మార్గంలో నడిపించిందన్నారు. పేద విద్యార్థులకు విద్య, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించాలనే సంకల్పంతో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరింతమంది దాతలు సహకరిస్తే సేవా కార్యక్రమాలను ఇంకా విస్తృత స్థాయిలో చేపట్టగలమని ఆకాంక్షించారు. అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేయగా, వికలాంగ పిల్లలను పోషించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ కుటుంబానికి నరసింహులు రూ.10,116ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సేవా కార్యక్రమంతో స్ఫూర్తి పొందిన కొందరు విశ్రాంత ఉద్యోగులు తమవంతుగా మరో రూ.10 వేల సహాయాన్ని అందించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమం ముగింపులో మానవతా విలువలను ప్రతిబింబించే గీతాలను ఆలపించి వందన సమర్పణ చేశారు. అనంతరం సామూహిక భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అమరాపురం మే11 సీమవార్త



అమరాపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ అధ్యక్షులు ఈరన్న అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. కావున మండల సర్వసభ్య సమావేశమునకు మండలంలోని అన్ని శాఖల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికను తీసుకొని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని అదేవిధంగా మండలంలోని జడ్పిటిసి,ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## ఆ ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయండి.....ఎస్ టి యు!!!



నంబులపూలకుంట: మే 11 (సీమ వార్త):రెమీడియల్ తరగతులు, బడి పిలుస్తోంది లాంటి కార్యక్రమాల్లో వేసవి సెలవుల్లో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒకవైపు ఎండ తీవ్రత అధికంగా ఉన్నదని ప్రజలు ఎండలో తిరగరాదని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవి సెలవుల్లో రెమీడియల్ తరగతులు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంపుకు హెచ్ఎంలు ఉపాధ్యాయులు బడి పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరయ్యేందుకు ఆసక్తి చూపడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో హాజరు విషయంలో ఉపాధ్యాయులను ఒత్తిడి చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో బడిబాట కార్యక్రమాన్ని వేసవి సెలవులు అనంతరం నిర్వహించాలని డిమాండ్ చేశారు. వెకేషన్ డిపార్ట్మెంట్ గా ఉన్న విద్యాశాఖలో వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులతో పని చేయించడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసి రెమిడీయల్ తరగతులు, బడి పిలుస్తుంది కార్యక్రమాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నీలకంఠాపురం లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

మడకశిర మే 11 సీమ వార్త



మండల పరిధిలోని నీలకంఠాపురం దేవస్థానములులో హనుమాన్ జయంతి వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన. జయంతిని పురస్కరించుకుని వేకువజామునే శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుల పూజ నిర్వహించి, విశేష పుష్పాలంకరణ చేశారు. అనంతరం లోక కళ్యాణార్థం అర్చక బృందం ఆధ్వర్యంలో 'శ్రీ తారకరామ హోమము' శాస్త్రోక్తంగా జరిగింది. విశేష అలంకరణలో ఉన్న ఆంజనేయస్వామి వారి ఉత్సవ విగ్రహాలను, కలశాన్ని ఆలయ మాడ వీధుల్లో ఊరేగిస్తూ ప్రాకారోత్సవం నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య ఈ ఉత్సవం వైభవంగా సాగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు మహా మంగళహారతి ఇచ్చి, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీలకంఠాపురం గ్రామస్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి



తాడిపత్రి మే 11 సీమ వార్త:

తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి సోమవారం తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెం, రెడ్డివారి పాలెం ప్రాంతాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధులు, డ్రైనేజీ, తాగునీరు తదితర అంశాలపై పలువురు తమ ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను వెంటనే పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. "ప్రజలకు అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని సూచించారు.

## తాడిపత్రి =ూ ఏజెంట్ రామనాథ్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న జెసి దంపతులు

తాడిపత్రిమే 11 సీమ వార్త:



తాడిపత్రి పట్టణంలోని సంజీవ్ నగర్‌లో జరిగిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. RTO ఏజెంట్ రామనాథ్ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలో పాల్గొన్న జెసి దంపతులు నవధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమానికి... అండగా సరోజ నాగేనాయక్

.... ఆశ్రమ నిర్మాణానికి...రూ.50,116 విరాళం

గోరంట్ల మే 11 సీమ వార్త.



గోరంట్ల మండలం గుమ్మాయిగారిపల్లిలోని శ్రీ మారెమ్మ దేవి ఆలయం ఆధ్వర్యంలో, శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజ్ స్వామి మరియు ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో వృద్ధులు, చిన్నపిల్లలు, అనాధల కోసం "అమ్మ అనాధ శరణాలయం" నూతనంగా నిర్మిస్తున్నారు.ఈ ఆశ్రమ నిర్మాణానికి సమాజ సేవకుడు, గోరంట్ల మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సరోజ నాగేనాయక్ రూ.50,116లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజ్ స్వామి చేతుల మీదుగా సమర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు సరోజ నాగేనాయక్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో అనాధలు, వృద్ధులకు సేవ చేయడం గొప్ప విషయమని, ఆశ్రమ నిర్మాణానికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, పుటక శంకర్, సాయినాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ మహారాజ్ మారెమ్మ తల్లి దేవరా సందర్భంగా యువకులకు టీ షర్ట్స్ పంపిణీ.

కర్నూలు మే 11 సీమ వార్త.



కర్నూలు జిల్లా కొల్లంపల్లి తాండ గ్రామం బంజారా ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ మారెమ్మ తల్లి దేవర పురస్కరించుకొని గ్రామ యువకులకు ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు సత్తెమ్మ, రంగస్వామి రెడ్డి, రాముడు లు ఆధ్వర్యంలో టీ షర్ట్ ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. క్రికెట్ ఆడటం వల్ల యువకులలో ఉత్సాహం మానసిక ఆరోగ్యకరం,ఉంటారని మనిషి దైనందిన జీవితంలో క్రీడలు ఆడటం వల్ల ఎలాంటి కష్టాలు ఉన్న మానసికంగా ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ఉంటుందని మారుమూల గ్రామమైన యువకులను చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని రానున్న రోజుల్లో అనేక క్రికెట్ పోటీలలో పాల్గొని తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని గ్రామ యువకులను ఉద్దేశించి కొనియాడారు. రెండు జట్ల మధ్యన జరిగే ప్రత్యర్థుల పోరు కాకుండా ఇరుజట్లు శాంతియుతంగా గెలుపోటములు సహజమని భావించి క్రీడలను ఆడుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో గ్రామంలో యువత కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ యువకులకు క్రీడల కోసం చేయూతనందిస్తామని తెలిపారు. గ్రామ యువకులకు టీ షర్టు పంపిణీ చేయడంతో క్రీడాకారులు నాయకులకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ రెడ్డి సమాజం ప్రముఖులకు ఘన సన్మానం




బళ్లారి, మే11 సీమవార్త :

వీరశైవ లింగాయత్ రెడ్డి సమాజం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నగరంలోని బసవ భవన్‌లో నిర్వహించిన మహాసాధ్వి హేమారెడ్డి మల్లమ్మ 604వ జయంతి కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులను సన్మానించారు. కిష్కింద విశ్వవిద్యాలయం కళాధిపతి డాక్టర్ యశ్వంత్ భూపాల్ విద్యారంగంలో చేసిన సేవలకు గాను. సంగనకల్లు బసవరాజ్ తన సామాజిక సేవ కోసం. మంజునాథ్ వైద్యరంగంలో చేసిన సేవలకుగాను బళ్లారి మెడికల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. మాజీ మేయర్ పార్వతి ఇందుశేఖర్ న్యాయశాఖలో ఆయన చేసిన సేవలకు గాను. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న సిందావాల కేశవరెడ్డి, మీడియా రంగంలో సేవలందించిన కర్ణాటక వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు నడవి వీరభద్రగౌడలను సమాజం అధ్యక్షుడు డా.ఎస్.జె.వి. మహిపాల్, నాయకులు ఉడేద బసవరాజ్, సంగనకల్లు హిమంత్ రాజ్, జానెకుంటె నేపాక్షప్ప, నెల్లూడి అయ్యప్ప, సురేఖ మల్లనగౌడ్, డాక్టర్ రేణుకా మంజునాథ, డాక్టర్ భాగ్యలక్ష్మి, సుమంగళమ్మ బసవరాజ్, సుమారెడ్డి తదితరులు గౌరవ సన్మానంతో సత్కరించారు. డాక్టర్ బసవరాజ్ గడగిన, మించేరి నరేంద్రబాబు సన్మానితులను సభికులకు పరిచయం చేశారు.

## ఫెర్రర్ ఘాట్‌లో పరిటాల శ్రీరామ్..!!

ధర్మవరం రూరల్ మే 11 సీమ వార్త.

ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ ను ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సందర్శించనున్నారు. ఈనెల 14, 15తేదీల్లో మంత్రి లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా ముందుగా 14వ తేదిన బత్తలపల్లికి చేరుకుని.. అక్కడ ఆర్డీటీ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఘాట్ ను సందర్శించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి లోకేష్ టీంతో కలిసి ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. ఘాట్ ను పరిశీలించిన అనంతరం ఆర్డీటీ ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులతో మాట్లాడారు. ఇటీవల ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించడంలో మంత్రి నారా లోకేష్ ఢిల్లీ స్థాయిలో కీలకంగా వ్యవహరించారని ఈ సందర్భంగా శ్రీరామ్ గుర్తు చేశారు. లక్షల మందికి సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ విషయంలో మొదటి నుంచి మంత్రి లోకేష్ సానుకూలంగా ఉన్నారని.. ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం ఆయన చాలా కృషి చేశారన్నారు. అందుకే జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ముందు ఫాదర్ ఫెర్రర్ ఘాట్ ను సందర్శించనున్నట్టు తెలిపారు. ఆ తర్వాత ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను కూడా పరిశీలిస్తారని చెప్పారు. మరోవైపు బత్తలపల్లికి మంత్రి నారా లోకేష్ రానున్న నేపథ్యంలో భారీ స్వాగతం పలికే విధంగా శ్రీరామ్ ప్రణాళిక చేస్తున్నారు. ఆర్.కే. ఫంక్షన్ హాల్లో ధర్మవరం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఉన్న నేపథ్యంలో అక్కడ కూడా ఏర్పాట్లను పరిశీలించారు. ఆ తర్వాత ధర్మవరంలోని పార్టీ కార్యాలయంలో ధర్మవరం పట్టణ, రూరల్ మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నారా లోకేష్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, ఇతర వాటిపై చర్చించారు. బత్తలపల్లిలో మంత్రి లోకేష్ కు భారీ స్వాగతం పలికేందుకు శ్రేణులంతా తరలిరావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనను విజయవంతం చేద్దామని నాయకులు, కార్యకర్తలకు సూచించారు..

## రాయలసీమ నేటి నుండి..."రాయల్" సీమ.

మడకశిర 11 సీమ వార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాయలసీమ ప్రాంతం "రాయల్" సీమగా మారబోతున్నాయని చెప్పడానికి గర్వపడుతున్నానని శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుల శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉదయం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ ప్రఖ్యాత మోటార్ సైకిళ్ల తయారీ సంస్థ రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ తెలుగునేలపై అడుగుపెట్టడం ప్రతి తెలుగువాడికి గర్వించదగిన విషయం అని తెలిపారు. తెలుగు ప్రజల హితం కోరి పనిచేసే నాయకులు నారా చంద్రబాబునాయుడు అని, ఆయన విజన్ నుండే తెలుగువారి కీర్తిప్రతిష్టలు ప్రపంచస్థాయికి ఎదిగిందని చెప్పడానికి ఇదొక ఉదాహరణ. చిత్తూరుజిల్లా, సత్యవేడులో 267 ఎకరాల విస్తీర్ణంలో, రూ.2,200కోట్ల పెట్టుబడితో, 5వేల మందికి పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ ఏపీకి దూసుకొస్తోంది. ఒకప్పుడు రాయలసీమ అంటే కరువుప్రాంతం అని లిఖించబడిన చరిత్ర.....చంద్రబాబుగారి నేతృత్వంలోని కూటమి పాలనలో రాయలసీమ అంటే ఆటోమొబైల్ హబ్ అని, స్పోర్ట్స్ హబ్ అని, ఇండస్ట్రియల్ కారిడార్ అని సరికొత్త చరిత్ర నమోదుకాబడుతోంది. 2019-24 మధ్య కాలంలో రాయలసీమ యువత ఉద్యోగాల కోసం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లాల్సిన పరిస్థితి ఉంటే....నేడు చంద్రబాబు దార్శనికత వల్ల వస్తున్న కంపెనీల దెబ్బకు ప్రక్కరాష్ట్రం యువత ఏపీకి వచ్చి ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది. మన రాష్ట్రం యువత కలలకు రెక్కలు తొడిగేవిధంగా వేలాది ఉద్యోగావకాశాలు తీసుకొస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుగారు, యువమంత్రి నారా లోకేష్ , రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చే విషయంలో చేస్తున్న కృషి కొనియాడదగినది. భారతదేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25శాతం ఏపీకే వచ్చాయంటే అది కేవలం చంద్రబాబుగారి వల్లే సాధ్యమైంది. రాయలసీమ ప్రాంతాన్ని ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో నింపుతున్న చంద్రబాబుగారికి హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు. రాయలసీమ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సోమవారం రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ బండ్లతో భారీగా ర్యాలీ చేపట్టారు. వాల్మీకి సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్,ఎన్టీఆర్, రాజీవ్ గాంధీ, అమరాపురం బస్టాండ్ వరకు తెలుగు తమ్ముళ్లతో బుల్లెట్లతో భారీగా ర్యాలీ చేపట్టి పట్టణ ప్రజలను ఆకర్షించుకున్నారు. ఏ కార్యక్రమం చేసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వినూత్నంగా చేపట్టడం జరుగుతుంది దానిలోని బలంగానే సోమవారం జరిగిన బుల్లెట్ల ర్యాలీ కూడా వినూత్నంగా జరగడంతో పట్టణ ప్రజలు ఎంతో ఆత్రుతతో చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, లక్ష్మీ నర్సప్ప, నాగరాజు, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, దాసిరెడ్డి, కుమారస్వామి మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి,, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, కో క్లస్టర్ కన్వీనర్ కొత్తపల్లి మంజునాథ్, మీసేవ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వడ్డే రఘురాం,కదిరేపల్లి టిడిపి పంచాయతీ అధ్యక్షుడు డి పాండురంగ సెల్ అధ్యక్షులు కంబాలపల్లి శ్రీనివాస్, దూక్కలపల్లి నందకుమార్, గుడిబండ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, విశ్రాంతి ఇంజనీర్ మల్లికార్జున, తెలుగు యువత తాలూకా అధ్యక్షుడు అశ్వత్ నారాయణ, యువ నాయకుడు హెచ్ది హళ్లి శ్రీనివాస్, హరే సముద్రం కర్రీ అన్న,,టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నార.

## వేగవంత సేవలకు... అగ్నిమాపక దళం సిద్ధం..!!

**.... ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిలి**

**తాడిపత్రి అగ్నిమాపక కేంద్రంలో నూతన ఫైర్ ఇంజిన్ సేవలు ప్రారంభం**



తాడిపత్రి మే 11 సీమ వార్త:

ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత కోసం అగ్నిమాపక సేవలను మరింత ఆధునీకరిస్తున్నామని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తెలిపారు. తాడిపత్రి పట్టణ అగ్నిమాపక కేంద్రంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నూతన ఫైర్ ఇంజిన్ వాహనాన్ని ప్రారంభించారు. పాత వాహనం తరచుగా మరమ్మతులకు గురవుతూ అత్యవసర సమయాల్లో సేవలకు ఆటంకం కలిగిస్తుండటంతో, ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నుంచి ఈ కొత్త వాహనాన్ని మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. "అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు అగ్నిమాపక సేవలను ఆధునీకరిస్తున్నాం. ప్రజల ప్రాణాలు, ఆస్తిని కాపాడటం మా ప్రథమ ప్రాధాన్యం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి వి. శ్రీనివాస రెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, వి. మోహన్ బాబు అగ్నిమాపక శాఖ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మలేషియా అంతర్జాతీయ కరాటే పోటీల్లో బళ్లారి విద్యార్థులకు ఒక స్వర్ణం, రెండు రజతాలు, మూడు కాంస్య పతకాలు

బళ్లారి, మే11 సీమవార్త:

మలేషియాలోని ఇపాన్ నగరంలో జరిగిన 22వ అంతర్జాతీయ 'ఒకినావా గోజురై ఇపాన్ సిటీ ఓపెన్ కరాటే పోటీలు-2026'లో అద్భుత ప్రదర్శన కనబరచడం ద్వారా, బళ్లారిలోని గాంధీనగర్‌కు చెందిన 'శ్రీ పంచాక్షరి మార్షల్ ఆర్ట్స్ ట్రస్ట్' విద్యార్థులు జిల్లాకు మరియు రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. ఈ అంతర్జాతీయ పోటీలు మే 8 నుండి 10వ తేదీ వరకు మలేషియాలోని సుల్తాన్ అజియాన్ షా ఇన్‌స్టిట్యూట్, మలేషియా ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరియు తంజుంగ్ రాంభుట్టన్ ఇపాన్ సిటీ సహకారంతో నిర్వహించబడ్డాయి. మలేషియా, భారతదేశం, ఇండోనేషియా, తజికిస్తాన్, శ్రీలంక మరియు బంగ్లాదేశ్ సహా వివిధ దేశాల నుండి వెయ్యికి పైగా పోటీదారులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మలేషియా క్రీడా శాఖ మంత్రి డాక్టర్ మహమూద్ తౌఫిక్ జోహరి ప్రారంభించారు. మలేషియాలోని 'ఒకినావా



గోజురై కరాటే అకాడమీ' వ్యవస్థాపకులు, గ్రాండ్ మాస్టర్ అనంతన్ ఈ పోటీలకు అధ్యక్షత వహించారు. 15 ఏళ్ల లోపు విభాగంలో, కుమారి నయోనికా మంగళం 'కుమితే' విభాగంలో ఒక స్వర్ణ పతకాన్ని మరియు మరొక రజత పతకాన్ని గెలుచుకోగా; కుమారి నక్షత్ర వర్ణ మంగళం 'కుమితే' విభాగంలో ఒక కాంస్య పతకాన్ని మరియు 'కాటా' విభాగంలో మరొక కాంస్య పతకాన్ని సాధించారు. 15 ఏళ్ల పైబడిన విభాగంలో, ప్రజ్వల్ గణేష్ 'కాటా' విభాగంలో రజత పతకాన్ని గెలుచుకోగా; ముదియమామ్ దేవగన్ శ్రీవత్స 'కుమితే' విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. మొత్తం పోటీలలో, శ్రీ పంచాక్షరి మార్షల్ ఆర్ట్స్ ట్రస్ట్ విద్యార్థులు ఒక స్వర్ణం, రెండు రజతాలు మరియు మూడు కాంస్య పతకాలను గెలుచుకోవడం ద్వారా, అంతర్జాతీయ స్థాయిలో బళ్లారి నగర క్రీడా విజయాలను చాటిచెప్పారు.

ఈ ఘనత సాధించిన విద్యార్థులను ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు విక్రమ్ మహిపాల్, సభ్యులు షబరి రవిచంద్ర, ఆర్.ఎం. బసవరాజ్, హెచ్.కె. గౌరీశంకర్, హెచ్.ఎం. అంబరీష్, అలాగే ట్రస్ట్ అధ్యక్షుడు మరియు శిక్షకులు బంద్రాల్ ఎం. మృత్యుంజయ స్వామి అభినందించారు.

# పుట్టపర్తిలో భారీ పరిశ్రమల ఏర్పాటుతో.... అభివృద్ధికి కొత్త దిశ







**- లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ -- ఆమడగూరులో రూ.51 వేల కోట్ల రిలయన్స్ సోలార్ ప్రాజెక్ట్**

**- వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్న ప్రాజెక్టులు**

**- సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృతజ్ఞతలు**

పుట్టపర్తి, మే 11 సీమ వార్త

పుట్టపర్తి నియోజకవర్గంలో భారీ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఈప్రాంత అభివృద్ధికి కొత్త దిశ దక్కనుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తిలో లక్ష కోట్ల వ్యయంతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఎంతో కృషి చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అలాగే ఆమడగూరులో రూ.51 వేల కోట్లతో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుండటం నియోజకవర్గ రూపురేఖలను పూర్తిగా మార్చివేస్తుందని పేర్కొన్నారు. ఈ పరిశ్రమలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో సాధ్యమైందన్నారు. పుట్టపర్తిలో 650 ఎకరాలలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ఈ ప్రాంతంపై ఆసక్తి చూపారని అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్యసాయిబాబా నడయాడిన పుణ్యక్షేత్రంపై ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక అభిమానం ఉందని గత ఏడాదిలో సత్య సాయి బాబా శతజయంతోత్సవాలకు విచ్చేసిన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలపై ప్రత్యేక అభిమానంతో పరిశ్రమలు ఏర్పాటుకు ఎంతో మొగ్గు చూపారని కొనియాడారు. ఈనెల 15న పుట్టపర్తికి జూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మరియు కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తోపాటు ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇతర మంత్రులు పర్యటన సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, కేంద్ర రక్షణ శాఖ అధికారులు జిల్లా ప్రభుత్వ అధికారులు తదితరులు కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ పరిశ్రమల ద్వారా క్షేత్రస్థాయిలో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే దేశ అభివృద్ధి దిశగా పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మే 15న పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సతీష్ బాబు, కేంద్ర రక్షణ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పుట్టపర్తి ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసి వృత్తి నైపుణ్యాలలో శిక్షణనివ్వండి.

**- 28 ఏళ్లుగా సాయికళ-మాళప్ప దంపతులు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం.**

**- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య- బాలాజీ.**

హిందూపురం మే 11 సీమ వార్త

వేసవి సెలవులలో కాలం వృధా చేయకుండా వ్యసనాలకు బానిసలు కాకుండా పేద విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి వారికి వివిధ రకాలైన శిక్షణలు ఇచ్చి వారిని ప్రయోజకులుగా చేయడానికి పాటుపడుతున్న మార్గదర్శి విద్యానికేతన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కె. సాయికళ,కార్యదర్శి కే. మాళప్ప అభినందనీయులని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం 28 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తూ కరాటే, కంప్యూటర్, యోగ,





డ్రాయింగ్, డాన్స్,చక్కని దస్తూరి,క్రమశిక్షణ విద్యనందిస్తున్న మార్గదర్శి విద్యనికేతన్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీలు అన్నారు.హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న 28 వ సం. ఉచిత వేసవిబడి విద్యార్థుల సమక్షంలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే పిఎ లు హాజరై ప్రసంగించారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవిబడి విద్యార్థులకు హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో దాతలు పార్లమెంట్ సెక్రటరీ వి.రుబీనా బేగం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్ విద్యార్థులకు అన్నదానం చేశారు. ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కె.మాళప్ప, రుబీనా బేగం, అబూబకర్, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్, ,ఉపాధ్యాయులు కే.సాయికళ, మమత, సిరి, సాయి, సమీరా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల్లో లోకేష్ అడుగు..!!

-మొదటిపేజీ తరువాయి

కాగా త్వరలో లోకేష్ ను ముఖ్యమంత్రిని చేసేందుకు చంద్రబాబు తన వ్యూహాలకు పదునుపెట్టారు. నెలరోజుల క్రితం ఎమ్మెల్యేలను కుటుంబాలతో సహా లోకేశ్ తన నివాసానికి ఆహ్వానించి ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం ఆయన స్వయంగా క్షేత్ర సందర్శన చేస్తున్నారు .ఆయా ఎమ్మెల్యేలు, ప్రముఖ నాయకులు ,కార్యకర్తలతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలలో నేతల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు పరిష్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.అదే విధంగా కార్యకర్తలతో సమీక్షించి స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం ద్వారా పార్టీ శ్రేణులకు మరింత చేరువ అయ్యేందుకు లోకేష్ ఈ రూపంలో ప్రయత్నాలు చేస్తున్నారు.ఏది ఏమైనా యువతరం నేతలతో ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా వ్యూహాత్మకంగా తండ్రి కొడుకులు అడుగులు వేస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఇందులో భాగంగా ఎక్కడా పార్టీల్లో తిరుగుబాటు లేకుండా సవ్యంగా అధికార పీఠాన్ని లోకేష్ కి కట్టబెట్టడం త్వరలో జరుగుతుందని విశ్లేషకులు తెలియచేస్తున్నారు.